



# త్రివేణి పాఠశాలలో బతుకమ్మ

# సంబురం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బతుకమ్మ సంబరాలలో తేలియాడిన త్రివేణి ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు చేత బతుకమ్మ తయారు చేయించి ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తన సందేశంలో సాక్షాత్ దుర్గామాతకు ప్రతిరూపంగా పెద్దమ్మ తల్లిగా భావించి తెలంగాణ ప్రజలు తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా ఆరాధించేటువంటి బతుకమ్మ యొక్క ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. విజయదశమి, దసరా, బతుకమ్మ పండుగ మొదలైన పేర్లతో పిలిచే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మని ఇది తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ పల్లె పల్లెనా ఎంతో ఘనంగా జరుగుతాయని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు యొక్క గొప్పతనము ఇవన్నీ విద్యార్థులకు విద్యార్థులకు తెలియజేయడం కోసమే పాఠశాలలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ పాటలు పాడుతూ చక్కని నృత్యాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు